RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
మంగళవారం 07 అక్టోబర్ 2025
quicktodaynews.com


## నాల్గవ రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చేయండి

### మధ్యాహ్న భోజన పథకం కార్మికుల రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**నల్గొండ అక్టోబర్ 06 (క్విక్ టుడే న్యూస్)**

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు అనుబంధం నాలుగవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణలి కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో కార్మికులతో కలిసి తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నాలుగవ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అక్టోబర్ 26, 27 తేదీలలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో రెండు రోజులపాటు మహాసభలు జరగనున్నాయని అన్నారు. మహాసభ మొదటి రోజు జరిగే బహిరంగ సభకు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగసభను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ మహాసభకు 500 మంది ప్రతినిధులు హాజరవుతారని అన్నారు ఈ మహాసభలో గడిచిన మూడేళ్లలో చేసిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులకు పదివేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు యూనియన్ జిల్లా అధ్యక్షులు పానుగంటి లక్ష్మమ్మ మాట్లాడుతూ పండగ వేల కూడా కార్మికులకు బిల్లులు, వేతనాలు అందక అనేక ఇబ్బందులు పడ్డామని ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులను వేతనాలను వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పోల గాని యాదమ్మ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ జిల్లా నాయకులు కిన్నెర సైదమ్మ, అంజమ్మ, తంగిరాల శంకరమ్మ, దండ పుష్పలత, వేముల ఇందిర, చౌడోజ్ ధనమ్మ, పంగరెక్క రూతు, జాకటి లక్ష్మి, నేదునూరి కలమ్మ, నల్ల వెంకటమ్మ, వంగూరి రేణుక, చెరుపల్లి సత్తెమ్మతదితరులు పాల్గొన్నారు.

# పినపాక కాంగ్రెస్ అడ్డా..

### కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఎమ్మెల్యే పాయం...







**పినపాక ఆర్ సీ అక్టోబర్ 6, క్విక్ టు డే న్యూస్**

మణుగూరు లోనిహనుమాన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన పెనుపాక నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిసి అధ్యక్షులు పొదేం వీరయ్య, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులకు నియోజకవర్గ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూఎన్నికలు రాకపోవడానికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొన్ని డిక్లరేషన్లు ఇచ్చారని, అందులో భాగంగా బీసీలకు 42% డిక్లరేషన్ ఇచ్చిందని అన్నారు. ఈ నేపథ్యంలో బీసీ లకు రిజర్వేషన్ ఇచ్చిన తర్వాత ఎన్నికలకు వెళదామనే ఉద్దేశంతోనే ఈ ఎన్నికలు కాలయాపన జరిగిందే తప్ప మరే ఉద్దేశం లేదని పేర్కొన్నారు.అలాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ సెల్ ఏర్పాటు చేసి శాసనసభలో బిల్లు ప్రవేశపెడితే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బిల్లును అడ్డుకున్నదని అన్నారు.ఐనా కూడా కేంద్రం బీసీ బిల్లు అడ్డుకున్న తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు సిద్ధమైందని తెలిపారు. ఈ సందర్భంగా బిల్లును అడ్డుకొనే ప్రయత్నంలో ప్రత్యేక జీవో తీసుకువచ్చి ఎలాగైనా బీసీ సోదరులకు 42% రిజర్వేషన్ ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నికలకు ముందుకెళ్తే కోర్టులో పిటిషన్లు పడ్డ సందర్భాలు కోకొల్లలు, కోర్టులలో ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎన్నికలు జరగాలని కృత నిశ్చయంతో ముందుకెళ్తూ స్థానిక ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలు ప్రకటించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తమ సూచించిన అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి తప్పకుండా అవకాశం కల్పిస్తామని అన్నారు, అయితే తమ నిర్ణయించిన అభ్యర్థుల విషయంలో గెలుపు గురించి వారే బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.గత స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయాలు వేరు,అప్పటి పరిస్థితిలు వేరు నాటి రాజకీయ సమీకరణాలు వేరు, ఇప్పుడు ప్రభుత్వాలు,పదవులు మారాయి, కాంగ్రెస్ పార్టీలో గౌరవం దక్కాలన్న, గౌరవం రావాలన్నా గ్రామస్థాయిలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, నాయకులు కష్టపడితేనే పార్టీకి ఆ గౌరవం దక్కుతుందని పిలుపునిచ్చారు.పినపాక అంటే కాంగ్రెస్ అడ్డ, జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించారు. ఈ ఎన్నికల్లో ఎంపీటీసీ ,జెడ్పిటిసి, సర్పంచ్ స్థానాల్ని, జిల్లాలో జడ్పీ చైర్మన్ కాంగ్రెస్ ను కార్యకర్తలు, నాయకులు గెలిపించుకోవలని ముఖ్య నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలోజిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న , చందలింగయ్య దొర. అన్ని మండలాల సీనియర్ నాయకులు,మండల అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం జడ్పీటీసీ, ఎంపిటిసి అభ్యర్థుల ఆశావాహులు దరఖాస్తులు ఎమ్మెల్యే ష్మాయం వెంకటేశ్వర్లు ద్వారా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదేం వీరయ్య సేకరించారు.

## స్థానిక ఎన్నికల్లో

# రిజర్వేషన్లను వ్యతిరేకించిన బిజెపిని ఓడించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు: ఎల్. దేశ్యానాయక్ పిలుపు

**అచ్చంపేట, అక్టోబర్ 06 (క్విక్ టు డే న్యూస్):**

తెలంగాణ రాష్ట్రం లో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను బీజేపీ అడ్డుకోవడానికి ప్రయయత్నిస్తోందని, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బీజేపీని స్థానిక ఎన్నికల్లో ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎల్. దేశా నాయక్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజక వర్గం లోని బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో శనివారం నిర్వహించిన సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని ఆయన ఆరోపించారు. కార్మిక చట్టాలను బలహీనపరిచేలా చర్యలు తీసుకుంటూ, బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు మద్దతుగా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రిజర్వేషన్లపై బీజేపీకి వ్యతిరేకమైన వైఖరిని ప్రజలు గమనించాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ ఎన్నికల్లో సిపిఎం పార్టీ తరఫున మండలంలో మూడు ఎంపీటీసీ స్థానాలు, మూడు సర్పంచ్ స్థానాల్లో అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, వారిని గెలిపించాలని ఆయన కోరారు. ప్రజల సమస్యలను నిరంతరం ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చే పార్టీలు కమ్యూనిస్టు పార్టీలేనని, ఎర్రజెండా ప్రజా ఉద్యమాలే పునాదిగా నిలుస్థాయని తెలిపారు. బీజేపీ పాలిత



రాష్ట్రాల్లో ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కార్పొరేట్ వ్యవస్థకే తోడుగా బీజేపీ పాలన కొన సాగుతోందని ఆయన విమర్శించారు. ప్రజా ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడే సిపిఎం పార్టీకి మద్దతు తెలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం బల్మూరు మండల కార్యదర్శి అండ్ శంకర్ నాయక్, గ్రామ శాఖ కార్యదర్శి భాస్కర్, బాలయ్య, పరశురాములు గౌడ్, లక్ష్మయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ మాల ఉప కులాల అలయ్ బలయ్





**నల్గొండ అంబేద్కర్ భవన్ అక్టోబర్ 06 (క్విక్ టుడే న్యూస్)**

మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న పలు అంబేద్కర్ సంఘాల ప్రతినిధులకు, దళిత ఉద్యమకారుల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది విడిపోతా పడిపోతాం కలిసి ఉంటే నిలబడతామని ఏకైక లక్ష్యంతో అంబేద్కర్ ఆశయా లను పరిపూర్ణం చేసేందుకు దళిత కులాల ఆత్మీయ సమ్మేళనాన్ని మరియు అంబేద్కర్ వారసుల అలాయ్ బలాయ్ కార్యక్రమం త్వరలో నిర్వహిస్తున్నామని దళిత సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఉద్యమాలని దళిత సంక్షేమాన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకుపోయేందుకు, దళిత కులాలకు జరుగుతున్న నష్టాలను నివారించేందుకు అందరూ ఏకం కావలసిన అవసరం ఉందని పలువురు దళిత నేతలు ప్రత్యక్షంగా పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో . మాస్ రాష్ట్ర కన్వీనర్ పెరిక కరణ్ జయరాజ్, గౌరవ అధ్యక్షులు కత్తుల షణ్ముఖ కుమార్, సీనియర్ అడ్వకేట్ సలహాదారుడు ఎండి నజీర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్య శ్రీనివాస్, మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు, మాస్ జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల తులసీదాస్, జిల్లా ఉపాధ్యక్షులు వంటెపాక యాదగిరి, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, మాస్ నియోజకవర్గ అధ్యక్షులు చింత శివరామకృష్ణ, మాస్ పట్టణ అధ్యక్షులు ఇరిగి ప్రసాద్, అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల సన్నీ, మాస్ పట్టణ ఉపాధ్యక్షులు రేడపాక విజయ్, మాస్ పట్టణ ఉపాధ్యక్షులు కాశీనాథ్, జిల్లా అధ్యక్షులు పుల్లెంల సందీప్, మాస్ పట్టణ సెక్రెటరీ బుర్రి స్వామి. తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బూర్జువా పార్టీలను ఓడించండి

### ప్రజా పాలన కోసం ఎంసీపీఐ అభ్యర్థులను గెలిపించండి

### జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య

**కేసముద్రం అక్టోబర్ 06(క్విక్ టుడే న్యూస్)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ బూర్జువా, దోపిడీ వర్గ పార్టీలను ఓడించాలని ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి పానుగంటి నర్సయ్య పిలుపు నిచ్చారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజిలో సోమవారం ఉల్లి ప్రతాప్ అధ్యక్షతన ఎంసీపీఐ మహబూబాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పానుగంటి నర్సయ్య మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో మూడు జెడ్పీటీసీ స్థానాల్లో, పది ఎంపీటీసీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు తెలిపారు.ప్రజలు మళ్లీ బూర్జువా పార్టీల వంచనలకు లోనవకూడదని ఆయన పిలుపునిచ్చారు.గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయివరకు అవినీతి, ధనప్రభావం, మితిమీరిన ఎన్నికల ఖర్చులు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వేదికగా స్థానిక సంస్థలు మారాలంటే ప్రజాపక్ష పార్టీలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వ నిధులు పేదల అభివృద్ధికి కాకుండా నేతల జేబుల్లోకి వెళ్తున్నాయన్న ఆరోపణ చేశారు. రైతులు, కూలీలు, చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న కష్టాలను పరిష్కరించగల శక్తి ప్రజా పోరాట పార్టీ అయిన ఎంసీపీఐకే ఉందని నర్సయ్య స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఒకే తాను గుడ్డలని వ్యాఖ్యానించారు.కేసముద్రం మండలం ఎంసీపీఐ బలమైన కోటగా మారాలని ప్రతి కార్యకర్త గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలను చైతన్య పరచాలని ఆయన సూచించారు. యువత, మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చాలని




పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో ప్రజా పాలనను నెలకొల్పడమే తమ పార్టీ లక్ష్యమని నర్సయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ, ప్రజాసంఘాల రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు మర్రిపెల్లి మొగిలి, జాటోత్ బిచ్యానాయక్,ఇరుప ప్రియాంక, బానోతు లాలు, బానోతు సుగుణ, సపావత్ లింబ, వాంకుడోత్ మొగిలి, వాంకుడోత్ శ్రీను, శివనాధుల శ్రీను, గుగులోతు కిషన్, గొల్లపల్లి ఎల్లమ్మ, ఎడ్ల శ్రీను శ్రీను, అజ్మీరా చందు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో మత్స్యశాఖకు

# మంత్రి ఉన్నట్టా, లేనట్టా జేపీ మత్స్య సెల్

**నల్గొండ అక్టోబర్ 06 (క్విక్ టుడే న్యూస్)**

మత్స్య సెల్ కో కన్వీనర్ లోకనబోయిన రమణ ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలు, వారి హక్కులు నిత్యం కాలరాసే పరిస్థితి కొనసాగుతోందన్నారు. ఏటా ప్రజల ఖజానా నుండి రూ.100 కోట్లకు పైగా మత్స్యశాఖ ఖర్చు చేస్తున్నా, ఈ వ్యయాలు మత్స్యకారులకు మేలు చేయకపోగా, కాంట్రాక్టర్లు, దళారులు లాభ పడేలా మారుతున్నాయన్నారు. ప్రజాధనం మత్స్యకారుల అభివృద్ధి కోసం కాకుండా, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించేలా, అవినీతిపరుల జేబులను నింపే యంత్రాంగంగా మారిందనీ. రాష్ట్రంలోని మత్స్యకారులు తమ అవసరాలను, సమస్యలను ప్రతిపాదిస్తూ ఉచిత చేప పిల్లల పథకం వద్దు అని మొరపెట్టుకుంటున్నా, బలవంతంగా ఈ పథకాన్ని మత్స్య సొసైటీలకు రుద్దుతూ కొనసాగించటం మత్స్యశాఖ అసలు ఉద్దేశ్యం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తిస్తోందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత చేప పిల్లల పథకం మత్స్యకారులకు నిజంగా మేలు చేస్తుందా, లేదా అన్నది వారిని, వారి సొసైటీలను, లేదా మత్స్యకారుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న సంఘాలను గాని కలిసే ప్రయత్నం చేయకుండా, మత్స్యశాఖ మంత్రివర్యులు నిశ్శబ్దంగా ఉండటం కూడా పలు అనుమానాలకు తావు ఇస్తోందన్నారు



